SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 51 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 12-05-2026

- 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తికి సాయం కోరిన సీఎం
- చెరువుల ఆధునీకరణకు రూ. 285 కోట్లు విడుదల చేయాలని వినతి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.
- రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.
- పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని చంద్రబాబు కేంద్ర మంత్రికి వివరించారు.
- కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) పరిధిలోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.
- రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల తాగునీటి కష్టాలు తీర్చే పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు

## అనుమతులు ఇవ్వాలి

**సోమనాథ్ ఆధ్యాత్మిక వారసత్వానికి చిహ్నం..**

**ప్రపంచవ్యాప్త భక్తులకు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**

**ఒడిశా అడ్డంకులు తొలగించండి**

**కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశం**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల లోపు పూర్తి చేసేందుకు కేంద్రం పూర్తిస్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని చంద్రబాబు కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని, మిగతా 2లో

### అవార్డులు సాధించిన పంచాయతీలకు,

## సర్పంచ్‌లు, అధికారులకు అభినందనలు

పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించిన పవన్..
ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం..
స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం గుర్తించిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు.



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్-2025 అవార్డు ల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి రెండో స్థానం దక్కడం గర్వకారణమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రం గుర్తించిందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపా రు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్-2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్-2025 అవార్డు ల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మిగతా 2లో

### మూడో ప్రత్యామ్నాయం... ఏపీకి విశ్వసనీయ పార్టీ కావాల్సిందే



- ఏపీకి మూడో ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి రెడ్డి
- రాష్ట్ర రాజకీయాలు రెండు తీవ్ర ధోరణుల మధ్య చిక్కుకున్నాయని వ్యాఖ్య
- టీడీపీది పట్టణ పక్షపాతమని, వైసీపీది కేవలం సంక్షేమమని విమర్శ
- అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేసే నాయకత్వం రావాలని ఆకాంక్ష

ఏపీ రాజకీయాలపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఇప్పుడు ఒక బలమైన మూడో ప్రత్యామ్నాయం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన చేసిన తాజా ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర రాజకీయాలు మిగతా 2లో

### అమరావతిలో ఏబీఎన్ రాధాకృష్ణ

## పిల్లలకు ప్లాట్లు ఎలా ఇస్తారు?

**చంద్రబాబు ఇంటి సమీపంలో రైతుల ప్లాట్లు ఉండొద్దా?**

- రాజధాని పేరుతో అమరావతిలో ఆర్గనైజ్ కరప్షన్ కొనసాగుతోందని మాజీ మంత్రి పేర్నినాని వ్యాఖ్యానించారు
- అమరావతి రాష్ట్రానికి గుదిబండగా మారిందన్న పేర్ని నాని మావిగన్ అభివృద్ధి చేస్తే రాష్ట్రంపై ఎలాంటి భారం పడదని అన్నారు.





రాజధాని పేరుతో అమరావతిలో ఆర్గనైజ్ కరప్షన్ కొనసాగుతోందని మాజీ మంత్రి పేర్నినాని వ్యాఖ్యానించారు. అమరావతి రాష్ట్రానికి గుదిబండగా మారిందన్న పేర్ని నాని మావిగన్ అభివృద్ధి చేస్తే రాష్ట్రంపై ఎలాంటి భారం పడదని అన్నారు. మిగతా 2లో

### 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా

## రూ.190 కోట్ల వస్త్రాల విక్రయం

**మీ దగ్గరకొచ్చే చేనేత వస్త్రాలు కొంటాం**

- సహకార సంఘాలతో మంత్రి సవిత
- నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించండి
- ట్రెండ్ కు తగ్గట్లు వస్త్రాలు నేయండి
- నేతన్నల స్కిల్ పెంచేలా శిక్షణిస్తాం
- చేనేతల రెట్టింపు ఆదాయమే కూటమి లక్ష్యం



అమరావతి : నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారికి ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. మిగతా 2లో


### భారత్‌ను లొంగదీసే శక్తి ఈ ప్రపంచంలో లేదు



- 1998 పోఖ్రాన్ అణు పరీక్షలను గుర్తుచేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు
- సోమనాథ్ ఆలయ 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని
- బుజ్జగింపు రాజకీయాలపై ప్రతిపక్షాలను విమర్శించిన మోదీ
- సోమనాథ్ పునరుద్ధరణ భారత సాంస్కృతిక స్వేచ్ఛకు ప్రతీక అని వెల్లడి మిగతా 2లో

## ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ముగింపు దశకు వస్తోంది

- ఇరాన్‌కు సపోర్టు.. ఉక్రెయిన్ యుద్ధం ముగింపుపై పుతిన్ కీలక వ్యాఖ్యలు
- ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



మాస్కో: ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన మిగతా 2లో

## అమెరికా ప్రతిపాదనలపై చర్చకు ఓకే

- ఇరాన్ అంగీకారం
- డ్రోన్ దాడితో ఖతార్ జలాల్లో నౌకకు నిప్పు
- అమెరికా అందజేసిన 14 సూత్రాల ప్రతిపాదనపై చర్చలకు ఇరాన్ సిద్ధమైంది.



అమెరికా అందజేసిన 14 సూత్రాల ప్రతిపాదనపై చర్చలకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం పాకిస్తాన్‌కు ప్రతినిధులను పంపించేందుకు అంగీకరించింది. మిగతా 2లో

## పవన్ తో సినిమా తీయాలనేది నా కోరిక



- పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఆయనతో భారీ చిత్రాన్ని నిర్మిస్తానన్న బాలినేని
- తప్పిదాలను ప్రశ్నించినందుకు వైసీపీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని వెల్లడి
- తనకు పదవుల మీద ఆశ లేదని పవన్‌కు చెప్పానన్న బాలినేని

జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఒక సినిమా నిర్మించాలనేది తన చిరకాల కోరిక అని మిగతా 2లో

- కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, పెట్టుబడులను వివరించిన మంత్రి
- అస్సాం సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్న లోకేశ్
- అమరావతిలో సింగపూర్ పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మాణం చేపడతామని వెల్లడి
- దేశానికే ఆదర్శంగా ఉండేలా టౌన్‌షిప్‌ను తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్
- గ్లోబల్ మైస్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దేందుకు సింగపూర్ సహకారం
- అమరావతికి చట్టబద్ధతతో పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం
- ఏపీ రాజధాని అమరావతిలో సింగపూర్‌లోని ప్రఖ్యాత పుంగోల్ జిల్లా తరహాలో ఒక భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు

### అమరావతిలో పుంగోల్ తరహా

## టౌన్‌షిప్.. దేశానికే ఆదర్శం

**సింగపూర్‌లో మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల వేట**

**ఏపీకి మీరే బ్రాండ్ అంబాసిడర్లు**

**ఎన్నారైలు ఏపీకి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపు**



ఏపీ రాజధాని అమరావతిలో సింగపూర్‌లోని ప్రఖ్యాత పుంగోల్ జిల్లా తరహాలో ఒక భారీ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ను నిర్మించనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి మిగతా 2లో

### చంద్రబాబు బడాయి మాటలు

## తప్పితే చేసిందేమీ లేదు'



- ఈ రెండున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బడాయి మాటలు చెబుతూ మాత్రమే ప్రభుత్వాన్ని నడిపించారని, ప్రజలకు చేసింది మాత్రం ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.
- ప్రజలకు ఏమీ చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు.

ఈ రెండున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బడాయి మాటలు చెబుతూ మాత్రమే ప్రభుత్వాన్ని మిగతా 2లో

## ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ముగింపు దశకు వస్తోంది

వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ అణ్వాయుధాల తయారీ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం ముగింపు దశకు వస్తోందని శుభవార్త చెప్పారు. విక్టరీ డే పరేడ్? అనంతరం పుతిన్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో మాస్కో ఒక సంప్రదింపుల దశకు సిద్ధమవుతోందని అనడానికి ఇది ఆయన ఇచ్చిన అత్యంత బలమైన సంకేతం.రష్యా-ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లకు పైగా భయంకరమైన పోరాటం సాగింది. ఈ క్రమంలో అమెరికా మద్దతుతో రష్యా, ఉక్రెయిన్ మూడు రోజుల కాల్పుల విరమణను ప్రారంభించాయి. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి జరిగిన అతిపెద్ద ఖైదీల మార్పిడిలో భాగంగా చెరొక దేశం 1,000 మంది ఖైదీలను మార్చుకోవడానికి అంగీకరించిన తరుణంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ప్రకటన వెలువడిన సమయం వెంటనే ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. క్రెమ్లిన్ సంవత్సరాలుగా సైనిక దృఢత్వాన్ని ప్రదర్శిస్తూ వస్తోంది, కానీ రష్యా నాయకుడి తాజా వ్యాఖ్యలు తెరవెనుక పెరుగుతున్న దౌత్యపరమైన కదలికలను సూచించాయి.మరోవైపు.. పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై పుతిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్-అమెరికా మధ్య వివాదం చాలా క్లిష్టంగా మారింది. అయితే, ఇరాన్ అణ్వాయుధాల తయారీ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవు. రష్యాకు ఇరాన్‌తో పాటు పర్షియన్ గల్ఫ్ దేశాలతో కూడా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇది మాకు కూడా సవాలుగా మారింది. ఇరు పక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం. ఈ ఘర్షణ త్వరగా ముగుస్తుందని ఆశిస్తున్నా. దీన్ని కొనసాగించాలనే ఆసక్తి ఎవరికీ లేదని నేను భావిస్తున్నా. అయితే సమస్య పరిష్కారానికి ఇంకా రాజీ అవకాశాలు ఉన్నాయి' అని అభిప్రాయపడ్డారు.

## అమెరికా ప్రతిపాదనలపై చర్చకు ఓకే

ఈ మేరకు మధ్యవర్తిగా ఉన్న పాక్‌కు సమాచారం పంపినట్లు ఇరాన్ అధికార వార్తా సంస్థ వెల్లడించింది. అయితే, లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు సహా అన్ని యుద్ధాలను నిలిపివేయాలని, నౌకాయానం భద్రతకు భరోసా ఇవ్వాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. ముందుగా వీటిపైనే చర్చలు జరగాలని స్పష్టం చేసింది. ఇవి కార్యరూపం దాల్చాకే హోర్ముజ్‌ను తిరిగి తెరవడం, అణుకార్యక్రమాన్ని వదులుకోవడంపై వంటి వాటిపై చర్చలు జరపాలని ప్రభుత్వం పేర్కొందని ఇరాన్ టీవీ తెలిపింది. ఈ షరతులపై అమెరికా స్పందించాల్సి ఉంది. మరోవైపు ఇరాన్--అమెరికాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఆటంకాలు కొనసాగుతున్నాయి. తాజాగా గుర్తు తెలియని ప్రాంతం నుంచి దూసుకొచ్చిన డ్రోన్ల దాడులతో ఖతార్ తీరంలోని ఓ సరుకు నౌకకు నిప్పంటుకోగా, కొన్ని డ్రోన్లు కువైట్ గగనతలంలోకి చొరబడ్డాయి. ఆదివారం ఉదయం అబుధాబి నుంచి వస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన డ్రోన్ దాడి ఫలితంగా చెలరేగిన మంటలను వెంటనే ఆర్పేశామని ఖతార్ తెలిపింది. ఆదివారం వేకువజామున తమ గగనతలంలోకి ప్రవేశించిన గుర్తు తెలియని డ్రోన్లను మధ్యలోనే పేల్చివేసినట్లు కువైట్ వెల్లడించింది. దాడులపై ఖతార్ తీవ్రంగా స్పందించింది. ఇలాంటి అత్యంత ప్రమాదకరమైన ఏమాత్రం ఆమోదయోగ్యం కాని ఉద్రిక్తత అంటూ వ్యాఖ్యానించింది. తాము గుర్తు తెలియని డ్రోన్లను కూల్చివేసినట్లు యూఏఈ రక్షణ శాఖ తెలిపింది. ఇవి ఇరాన్ ప్రయోగించినవేనంటూ ఆరోపించింది. గత వారం హోర్ముజ్ జలసంధిలో లంగరు వేసి ఉన్న తమ నౌకపై వెంటవెంటనే రెండు డ్రోన్‌దాడులు జరిగినట్లు దక్షిణ కొరియా నౌక ఆదివారం తెలిపింది. దాడితో పేలుడు, మంటలు చెలరేగాయని వెల్లడించింది.

## మూడో ప్రత్యామ్నాయం... ఏపీకి విశ్వసనీయ పార్టీ కావాల్సిందే

రెండు విచిత్ర ధోరణుల మధ్య చిక్కుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి టీడీపీ, వైసీపీల విధానాలను విమర్శించారు. "ఒకవైపు గ్రామీణ ప్రాంతాలను విస్మరించే టీడీపీ పట్టణ కేంద్రీకృత దృక్పథం, మరోవైపు అభివృద్ధిపై దార్శనికత లేని వైసీపీ కేవలం సంక్షేమ విధానం.. ఈ రెండు తీవ్ర ధోరణుల మధ్య ఏపీ రాజకీయాలు నలిగిపోతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రానికి ఎలాంటి నాయకత్వం అవసరమో కూడా ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేసే విశ్వసనీయమైన మూడో ప్రత్యామ్నాయం ఏపీకి కావాలని ఆయన ఆకాంక్షించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షిస్తూనే, వాటి ఫలాలను రాష్ట్రంలోని ప్రతీ ప్రాంతానికి చేరేలా చూసే నాయకత్వం రావాలని విజయసాయి రెడ్డి తన ట్వీట్‌లో వివరించారు. ఇటీవలే విజయసాయిరెడ్డి తాను కొత్త పార్టీ పెడతానని సూచనప్రాయంగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తాజా ట్వీట్ ప్రాధాన్యత సంతరించుకుంది.

## భారత్‌ను లొంగదీసే శక్తి ఈ ప్రపంచంలో లేదు

భారత్‌ను తలవంచేలా చేసే శక్తి ప్రపంచంలో ఏదీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 1998లో పోఖ్రాన్‌లో జరిపిన అణు పరీక్షలను గుర్తుచేస్తూ, భారత సంకల్పం ఎంత దృఢమైనదో ప్రపంచానికి ఆనాడే తెలిసొచ్చిందని అన్నారు. సోమవారం గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయంలో జరిగిన 'సోమనాథ్ అమృత్ మహోత్సవ్' వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.1998 మే 11న భారత శాస్త్రవేత్తలు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు జరిపి దేశ సత్తాను ప్రపంచానికి చాటారని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆ పరీక్షల తర్వాత ప్రపంచ దేశాలు మనపై అనేక ఆంక్షలు విధించి, ఆర్థికంగా ఇబ్బంది పెట్టాలని చూశాయని అన్నారు. అయినప్పటికీ భారత్ వెనక్కి తగ్గలేదని, మే 13న మరోసారి పరీక్షలు జరిపి తన రాజకీయ సంకల్పాన్ని నిరూపించుకుందని వివరించారు. "మనం వేరే మట్టితో తయారైన వాళ్ళం" అంటూ ఆనాటి ధైర్యాన్ని కొనియాడారు.సోమనాథ్ ఆలయం గురించి మాట్లాడుతూ.. 75 ఏళ్ల క్రితం జరిగిన ఆలయ పునరుద్ధరణ కేవలం ఒక సాధారణ కార్యక్రమం కాదని, అది భారత సాంస్కృతిక స్వేచ్ఛా ప్రకటన అని మోదీ అభివర్ణించారు. చరిత్రలో ఎన్నోసార్లు ఆలయాన్ని ధ్వంసం చేసినా, ప్రతిసారీ పునర్నిర్మించామని, ఇది భారత విశ్వాసానికి ఉన్న బలమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత సోమనాథ్ ఆలయ నిర్మాణంలోనూ బుజ్జగింపు రాజకీయాలు జరిగాయని, సర్దార్ పటేల్ వంటి వారి ప్రయత్నాలను నెహ్రూ వ్యతిరేకించారని విమర్శించారు. ఇదే తరహా రాజకీయాలు అయోధ్య రామమందిర నిర్మాణం విషయంలోనూ కొనసాగాయని అన్నారు.పునర్నిర్మించిన సోమనాథ్ ఆలయానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవ్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆలయంలో విశేష మహా పూజ, కుంభాభిషేకం, ధ్వజారోహణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హెలికాప్టర్ల ద్వారా ఆలయ గోపురంపై పూలవర్షం కురిపించారు.

## పవన్ తో సినిమా తీయాలనేది నా కోరిక

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆయన హీరోగా ఒక భారీ చిత్రాన్ని నిర్మించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను బయటపెట్టారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ప్రశ్నించినందుకే తాను ఆ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొన్నానని బాలినేని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ఉంటూనే తప్పులను ఎత్తిచూపడం వల్ల తన మంత్రి పదవిని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకకు జనసేన సరైన వేదిక అని భావించే తాను ఆ పార్టీలో చేరానని స్పష్టం చేశారు.జనసేనలో చేరే ముందే పవన్ కల్యాణ్‌కు తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పానని ఆయన తెలిపారు. తనకు ఎలాంటి పదవుల మీద ఆశ లేదని, కేవలం పార్టీ బలోపేతం కోసం ఒక సామాన్య కార్యకర్తలా పనిచేస్తానని పవన్‌కు హామీ ఇచ్చానని చెప్పారు.

## చంద్రబాబు బడాయి మాటలు తప్పితే చేసిందేమీ లేదు'

నడిపించారని, ప్రజలకు చేసేంది మాత్రం ఏమీ లేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. ప్రజలకు ఏమీ చేయకపోవడంతో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి రాంబాబు.. 'ఒక్కో కాన్ఫరెన్స్ లో ఒక్కో అంశంపై బడాయి మాటలు చెప్పారు. కానీ ఈ ఏడు సమావేశాల్లో చెప్పిన ఏ ఒక్క కార్యక్రమం కూడా చేయలేదు. మోదీ కన్నా చంద్రబాబు పరిపాలనాదక్షుడు అని గొప్పలు చెప్పుకోవడం తప్ప చంద్రబాబు ఇంకేం చేశారు?, ప్రపంచానికి పాఠాలు చెప్తాననే చంద్రబాబు మంత్రులు బృందాన్ని సింగపూర్ ఎందుకు పంపారు?, సింగపూర్‌లో స్టడీ చేసి సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారా?, ఇప్పుడు ఆ హామీలన్నీ ఎగ్గొట్టి సింగపూర్ లో ఏం చేశారు?, ఎన్నికలకు ముందు చూపించిన మేనిఫెస్టో ఇప్పుడు ఎక్కడుంది?, ఈ రెండేళ్లలో ఒక్క పేదోడికీ గజం స్థలం కూడా ఇవ్వలేదు. వార్డు, గ్రామ సచివాలయాలను సర్వ నాశనం చేశారు. ఏ పంటకీ గిట్టుబాటు ధరల్లేక రైతులు అల్లాడి పోతున్నారు. ఆరోగ్యశ్రీ, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఫీజు రియంబర్స్మెంట్ ఏమయ్యాయి?, సింగపూర్ పర్యటన కేవలం షికారు కోసమే. ఆర్భాటం తప్ప ప్రజలకు ఉపయోగపడేది ఏ ఒక్కటీ చేయలేదు. ప్రాజెక్టుల మీద చిత్తశుద్ధి లేని ప్రభుత్వం ఇది. జగన్ హయాంలో జరిగినంత వేగంగా పనులు జరగటం లేదు. ఇచ్చిన డబ్బులు కూడా ఎందుకు ఖర్చు చేయలేదని కేంద్రమే ప్రశ్నించింది. రాయలసీమ లిఫ్టును రేవంత్‌రెడ్డికి గిఫ్టుగా ఇచ్చారు. సోషల్ మీడియా పోస్టులపై మళ్ళీ అక్రమ కేసులు పెట్టటం దుష్ట సంప్రదాయం. ఎంతమందిని అరెస్టు చేసినా వెనక్కు తగ్గేదే లేదు. క్రిమినల్స్‌ని కంట్రోల్ చేయాల్సిన పోలీసుల్ని సోషల్ మీడియా వాళ్ల మీద ప్రయోగిస్తారా?, వెలిగొండలో మంత్రి రామానాయుడు చాలా డ్రామాలు చేస్తున్నారు. ఫోటోలకు స్టిల్ ఇవ్వటం తప్ప ప్రాజెక్టుకు ఎప్పుడు నీరు ఇస్తారో చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

## ఉద్యమకారులకు పథకాలు అందించాలి

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చాలని, జార్ఖండ్ తరహాలో.. రాష్ట్రసర్కార్ సంక్షేమ పథకాలు అందించాలని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఉద్యమకారులకు చెందిన పలు సంఘాల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని, జూన్2లోపు హామీలు నెరవేర్చకపోతే ఉద్యమకారులతో కలిసి కాంగ్రెస్ సర్కార్‌పై ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామన్నారు.

# పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి

ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ (ఈసీఆర్ఎఫ్) పరిధిలోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమ, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల తాగునీటి కష్టాలు తీర్చే పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, 'ప్రధానమంత్రి కృషి సించాయి యోజన', 'హర్ ఖేత్ కో పానీ' కార్యక్రమాల కింద రాష్ట్రంలోని చెరువులు, కుంటల మరమ్మతులు, ఆధునీకరణ పనుల కోసం రూ. 285 కోట్లు విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. కాలువల పూడికతీత, గట్ల బలోపేతం వంటి పనులకు ఈ నిధులు అవసరమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో భేటీ అయిన ఆయన, ప్రాజెక్టు పనుల్లో నెలకొన్న సాంకేతిక, ఆర్థిక అడ్డంకులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా 2011 నుంచి అమలులో ఉన్న 'స్టాప్ వర్క్ ఆర్డర్'ను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని, తద్వారా పనులు వేగంగా సాగుతాయని వివరించారు. తొలిదశలో 41.15 మీటర్ల మేర నీటి నిల్వకు అవసరమైన నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ, ఇప్పటికే డయాఫ్రామ్ వాల్ పనులు పూర్తయ్యాయని కేంద్రానికి నివేదించారు.

కుడి, ఎడమ కాలువల సామర్థ్యం పెంపు

రాష్ట్రంలోని సాగునీటి అవసరాల దృష్ట్యా పోలవరం కుడి, ఎడమ కాలువల సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంచినట్లు సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ అదనపు పనులకు సంబంధించిన నిధులను రీఎంబర్స్ చేయడంతో పాటు, ప్రాజెక్టు తదుపరి పనులకు అవసరమైన బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే 'హర్ ఖేత్ కో పానీ' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణ కోసం రూ.285 కోట్ల నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. కాలువల ఆధునీకరణ, పూడిక తీత వంటి పనుల ద్వారా రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

ఏపీ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం

రాష్ట్ర జల ప్రయోజనాల రక్షణపై కూడా సీఎం చంద్రబాబు గట్టిగా గళమెత్తారు. కృష్ణా నదిపై ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచే విషయంలో సుప్రీంకోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఎలాంటి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వవద్దని, కర్ణాటక చేపడుతున్న అప్పర్ కృష్ణా ప్రాజెక్ట్ పనులను నిలిపివేయాలని కోరారు. ఒకవేళ ఆనకట్ట ఎత్తు పెంచితే ఏపీ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని హెచ్చరించారు. అదే సమయంలో గోదావరి వరద జలాలను రాయలసీమ, దక్షిణ కోస్తాకు తరలించేలా 'పోలవరం-బనకచర్ల' లింక్ ప్రాజెక్టుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి వివరించారు.

గెజిట్ ప్రకారమే ముందుకు వెళ్తాం

వంశధార నదిపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం జారీ చేసిన గెజిట్ ప్రకారం తాము ముందుకు వెళ్తామని సీఎం తెలిపారు. ఏపీ అవసరాల కోసం 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో హెడ్ స్లూయిస్ నిర్మిస్తామని, ఇందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా ఒడిశా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. పోలవరం సహా రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ఏపీని జలవనరుల పరంగా సుసంపన్నం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ భేటీలో స్పష్టం చేశారు.సోమనాథ్ ఆలయం అమృతోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.గుజరాత్‌లోని పవిత్ర సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణ రజతోత్సవం (75వ వార్షికోత్సవం) సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. విశ్వాసం మరియు ఐక్యతకు ప్రతీక అయిన మన దేశంలో, సోమనాథ్ ఆలయం కేవలం ఒక ప్రార్థనా స్థలం మాత్రమే కాదని, అది భారత నాగరికత యొక్క శక్తికి మరియు గతంలో ఆలయ రక్షణ కోసం పోరాడిన వారి త్యాగాలకు నిదర్శనమని ఆయన కొనియాడారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం "వికాస్ భీ, విరాసత్ భీ" (అభివృద్ధి మరియు వారసత్వం) అనే నినాదంతో ముందుకు సాగుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో పయనిస్తూనే, మన ప్రాచీన సంస్కృతి మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని పునరుద్ధరించుకోవడాన్ని ఆయన ప్రశంసించారు. భారతదేశ ప్రగతి కోసం మరియు సాంస్కృతిక పరిరక్షణ కోసం కృషి చేసిన వారిని గౌరవించే విజన్ ప్రస్తుత ప్రభుత్వానికి ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఏర్పాటు చేశారు.కాగా, తన కుమార్తెను బండి భగీరథ్ వేధిస్తున్నారంటూ 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీరాబాద్ పోలీసులు సెక్షన్ 11 రెడ్‌విత్ 12 ఆఫ్ పోక్సో యాక్ట్, బీఎన్ఎస్ 74, 75 సెక్షన్ల క్రింద శుక్రవారం రాత్రి కేసు నమోదు చేశారు. మరోవైపు, బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు డబ్బుల కోసం తనను బెదిరిస్తున్నారని శుక్రవారమే భగీరథ్ కరీంనగర్ రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ముగ్గురిపై కేసు నమోదైంది. ప్రధాని నరేంద్ర మోడీ మావోయిస్టు వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రధాని వ్యాఖ్యలు దురదృష్టకరం అని మావోయిస్టుల లొంగు బాటుపై మేం చొరవ తీసుకున్నామన్నారు. మనుషులను చంపడం పరిష్కారం కాదని, మనుషుల ప్రాణాల విలువ మాకు తెలుసు అన్నారు. ఇవాళ మీడియాతో చిట్?చాట్?లో మాట్లాడిన రేవంత్ రెడ్డి మావోయిస్టులు, కమ్యూనిస్టులు ఏ సమస్యలపై కొట్లాడారో మేం వాటిపై చట్టాలు చేశామన్నారు. సమస్యలు తగ్గడం వల్లే మావోయిస్టులు తగ్గిపోయారని బుల్లెట్ కాదు బ్యాలెట్ అని మేం చెప్పామని చివరకు మావోయిస్టులు మా దారికి వచ్చారన్నారు.మావోయిస్టులు, ముస్లింలు ఈ దేశంలో భాగస్వాములు. ముస్లింలను వేరు చేసి చూపించడం మంచిది కాదన్నారు. కలిసి ఉండాలని ప్రధాని మాట్లాడాలి కానీ విడగొట్టాలని మాట్లాడటం దురదృష్టకరం అన్నారు. ఇదే బీజేపీ విధానం, వివక్ష అని విమర్శించారు. కాంగ్రెస్ హాయంలోనే బీజేపీ ఎదిగందని బీజేపీ ప్రమాదకరమని మేం చెప్పామా? అని ప్రశ్నించారు. అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే మోడీ ఉచిత సలహాలు ఇస్తున్నారని దేశ ప్రజలపై అప్రకటిత నిషేధం కొనసాగుతోందన్నారు. రాహుల్ గాంధీ 6 నెలల క్రితమే వీటన్నింటిపై చెప్పారన్నారు.

# అమరావతిలో పుంగోల్ తరహా టౌన్‌షిప్.. దేశానికే ఆదర్శం

నారా లోకేశ్ ప్రకటించారు. ఈ టౌన్‌షిప్ కేవలం రాష్ట్రానికే కాకుండా యావత్ భారతదేశానికే ఒక మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖతో జరిగిన జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ (జేఐఎస్‌సీ) సమావేశంలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సింగపూర్ మద్దతుతో అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అమరావతి ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిలో ఆసక్తిగల భాగస్వాములను ఆహ్వానిస్తూ ఆర్ఎఫ్‌పీ (ప్రతిపాదనల కోసం అభ్యర్థన) జారీ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. రాజధాని అమరావతికి ఇప్పుడు పూర్తిస్థాయి చట్టబద్ధత ఉందని, ఇది పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ టౌన్‌షిప్ నిర్మాణానికి ప్రపంచ బ్యాంకు నుంచి అవసరమైన మద్దతు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

### అమరావతిలో పుంగోల్ తరహా టౌన్‌షిప్.. దేశానికే ఆదర్శం

పొందారని లోకేశ్ ప్రస్తావించారు. వారి అనుభవాలను రాష్ట్ర విద్యా వ్యవస్థలో అమలు చేస్తామని చెప్పారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రి గాన్ సియో హువాంగ్, భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ ఐఏఎస్ అధికారులు దత్తి సురేంద్ర, అనంత శంకర్, పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, సింగపూర్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు సింగపూర్‌లో బిజీబిజీగా పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాలతో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు.పర్యటనలో భాగంగా ఉదయం సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకార్యాలయంలో జరిగిన 'జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ' సమావేశంలో లోకేష్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధి ప్రాజెక్టుల్లో సింగపూర్ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు.అలాగే ఈ పర్యటనలో భాగంగా ఈ రోజు మధ్యాహ్నం కమోడిటీస్ ఇంటెలిజెన్స్ సెంటర్ సీఈవో, సీఎఫ్ఓలతో భేటీ కానున్న మంత్రి, సాంకేతిక రంగంలో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. అనంతరం ప్రముఖ డిజైనింగ్ సంస్థ 'డీపీ ఆర్కిటెక్ట్స్' ప్రతినిధులతో సమావేశమై స్మార్ట్ సిటీ ప్లానింగ్, అమరావతి అభివృద్ధిపై చర్చించనున్నారు. ఏపీ నుంచి వెళ్లిన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షిస్తూ, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాలన, విద్యను రాష్ట్రానికి అందించడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనను కొనసాగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మీరంతా బ్రాండ్ అంబాసిడర్లుగా మారి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సింగపూర్‌లోని తెలుగు ప్రవాసులకు పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సోమవారం ఉదయం సింగపూర్ చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో ఎన్నారైలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు లభిస్తున్న ప్రోత్సాహం గురించి లోకేశ్ వారికి వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ ఏపీలో ప్లాంట్ ఏర్పాటు చేస్తుండటంపై ఎన్నారైలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో తమ వంతు కృషి చేయాలని, తాము పనిచేస్తున్న సంస్థల్లో ఏపీకి ఉన్న అవకాశాలను వివరించాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. పర్యటనలో భాగంగా లోకేశ్ పలు గ్లోబల్ కంపెనీల సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నారు.ఈ సింగపూర్ పర్యటన ముగించుకుని లోకేశ్ ఈరోజు రాత్రికి ఢిల్లీకి చేరుకోనున్నారు. మంగళవారం అస్సాం ముఖ్యమంత్రిగా హిమంత్ బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా హిమంత్ బిశ్వ శర్మ స్వయంగా లోకేశ్‌ను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. అస్సాం పర్యటన అనంతరం ఆయన అమరావతికి తిరిగి వస్తారు.

# అమరావతిలో ఏబీఎన్ రాధాకృష్ణ పిల్లలకు ఫ్లాట్లు ఎలా ఇస్తారు?

సోమవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఇంటి సమీపంలో రైతుల ఫ్లాట్లు ఉండొద్దా? రాధాకృష్ణ పిల్లలకు మాత్రం ప్లాట్లు ఇస్తారు. మిగితా వారికి అభివృద్ధి జగరని ప్రాంతంలో ప్లాట్లు ఎందుకు ఇస్తారు. చంద్రబాబు బినామీలకు న్యాయం జరుగుతోంది. కళ్లముందే భారీ దోపిడీ జరుగుతోంది. చంద్రబాబు కలలు కనే రాజధాని ఎప్పటికి అవుతుందో ఎవరికీ అంతుపట్టటం లేదు. ఐదు లక్షల మందిని సర్వనాశనం చేసే బదులు మావిగన్ రాజధానే బెటర్. మావిగన్ రాజధానికి సిరులు కల్పిస్తుంది. దీనిపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రశ్నిస్తే చంద్రబాబు సమాధానం చెప్పలేదు. పైగా తన మంత్రులతో వైఎస్ జగన్‌ని దూషిస్తున్నారు.అమరావతిలో వ్యవస్థీకృత అవినీతి జరుగుతోంది. అవినీతికి మారుపేరుగా అమరావతిని తయారు చేశారు.అవినీతే కాదు, వ్యవస్థీకృత వివక్ష కూడా జరుగుతోంది. సీఆర్‌డీఏ చట్టంలోని ఏ రూలు కూడా చంద్రబాబు, ఆయన మనుషులకు వర్తించవు. ఆ రూల్స్ అన్నీ సామాన్య ప్రజలు, రైతులకే చంద్రబాబు ఇల్లు ఈ6 రోడ్డులో కడుతున్నారు.ఆ స్థలం ఇచ్చిన రైతు కంచర్ల కుటుంబానికి అక్కడే ఎందుకు స్థలం ఇచ్చారు?.2024లో వారికి ప్లాటు కేటాయించటం, 2025లో చంద్రబాబు కొనుక్కున్నారు. ఐదు ఎకరాల్లో చంద్రబాబు కడుతున్న ఇంటిని ఏం ప్యాలెస్ అనాలి?.సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు మధ్యలోనే చంద్రబాబుకు ప్లాటు ఎలా వచ్చింది?.సాధారణ రైతులకు ఇలాంటి ప్రాంతాల్లో ఎందుకు ప్లాట్లు ఇవ్వరు?. చంద్రబాబు కడుతున్న ఇంటి పక్కన ఎవరూ ఉండటానికి వీల్లేదన్నట్టుగా గ్రీన్ బెల్ట్ గా ప్రకటించారు.మొదటి విడతలో భూములు ఇచ్చిన రైతులకు ఇంకా ప్లాట్లు ఇవ్వలేదు. ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు వెస్ట్ బైపాస్ పక్కన ప్లాట్లు ఎలా ఇచ్చారు?.బెజవాడ రమేష్‌కు నాలుగు ప్రధాన రోడ్ల మధ్యలో ఎలా ఇచ్చారు?.చంద్రబాబు మనుషుల్లోని కమ్మవారికే రాజధానిలో న్యాయం చేస్తున్నారు.మిగతా కమ్మ వారికి ఎందుకు న్యాయం చేయటం లేదు?. సుబ్బారావు అనే టీడీపీ నేతకు కూడా హైకోర్టు పక్కనే ఇచ్చారు. కేంద్ర మంత్రి పెమ్మసాని రైతులను గెటవుట్ అంటూ అవమాన పరుస్తున్నారు. ఆయన ఎదుట సెల్‌ఫోన్ లో కూడా మాట్లాడటానికి వీల్లేదు. మంత్రి చేష్టలకు రాజధాని రైతులు తీవ్రంగా అవమాన పడుతున్నారు. జూన్ లో వర్షాలు పడితే అమరావతిలో మళ్ళీ నీళ్లు నిలపడతాయిపనులన్నీ ఆగిపోతాయి, మరి రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారు?. ఇక ప్రభుత్వానికి మిగిలింది కేవలం రెండు ఆరు నెలలు మాత్రమే. ఏడ్చి ఏడ్చి రైతుల కన్నీళ్లు కూడా ఇంకి పోయాయి. రెండో విడత భూములు ఇవ్వని రైతుల భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారు. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు వైఎస్సార్‌సీపీ నిషేధం. ఒకవేళ ప్రభుత్వం తీసుకుంటే మా ప్రభుత్వం వచ్చాక తిరిగి ఇచ్చేస్తాం. లక్షన్నర చదరపు అడుగులతో చంద్రబాబు ఇల్లు కడుతున్నారు.

# 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల వస్త్రాల విక్రయం


ఇండెంట్ లో పేర్కొన్న నాణ్యమైన వస్త్రాలనే ఆప్కోకు విక్రయించాలని, ఆ సంస్థను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తున్నామని, ఇప్పటికే ఉచిత విద్యుత్ అందజేశామని తెలిపారు. చేనేతల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీని తీసుకొస్తున్నామని, నేతన్న భరోసా పథకం ద్వారా రూ.25 వేల ఆర్థిక సాయం అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో మంత్రి సవిత సోమవారం భేటీ అయ్యారు. చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాల కొనుగోలు, ఇతర సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చేనేతల బాగుకోరే ప్రభుత్వం తమదన్నారు. చేనేత కళాకారులు కాలరు ఎగరేసేలా బతకాలన్నది సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. 365 రోజులూ చేనేతలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 23 నెలల కాలంలో ఆప్కో ద్వారా రూ.190 కోట్ల అమ్మకాలు చేశామన్నారు. ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెంచడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చామన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా నేతన్నల కుటుంబాలకు ఎంతో మేలు కలుగుతోందన్నారు. 90 శాతం సబ్సిడీతో మగ్గం పనిముట్లు అందజేస్తున్నామని, నూలు కొనుగోలుపై 15 శాతం సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. నేతన్నలకు రెట్టింపు ఆదాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు.చేనేత అమ్మకాలకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సోషల్ మీడియాలో విస్తృతం ప్రచారం చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. ఆన్ లైన్ ద్వారా అమ్మకాలు చేస్తున్నామని, 6,770 చేనేత ఉత్పత్తులను 40 ఆప్కో షో రూమ్ ల ద్వారా ఈ కామర్స్ ద్వారా విక్రయిస్తున్నామని వెల్లడించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామని, వాటికి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో ఆవరణలో ఏర్పాటు చేసిన చేనేత ఎగ్జిబిషన్లకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. గతేడాది నిర్వహించిన మహానాడు సహా టీటీడీ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో జరిగే మహానాడు సందర్భంగా చేనేత ఎగ్జిబిషన్ స్టాళ్లు ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి సవిత తెలిపారు. చేనేతలకు ఆర్థిక మేలు కలిగేలా చేనేత సహకార సంఘాల చెంతకు వచ్చి చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు. చేనేత వస్త్రాలను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తామన్నారు. చేనేత అధికారులు స్వయంగా సహకార సంఘాల వద్దకు వచ్చి వస్త్రాలను కొనుగోలు చేస్తారన్నారు.

# అవార్డులు సాధించిన పంచాయతీలకు, సర్పంచ్‌లు, అధికారులకు అభినందనలు

రెండో స్థానం దక్కడం గర్వకారణమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అన్ని విధాలుగా సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొద్దిరోజుల క్రితం శస్త్ర చికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. వైద్యుల సూచన మేరకు ఆయన ప్రస్తుతం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో పూర్తి విశ్రాంతిలో ఉన్నారు. చాలా రోజుల తర్వాత పవన్ మళ్లీ పార్టీ కార్యకలాపాలపై దృష్టి సారించారు. సోమవారం సాయంత్రం ఆయన మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నట్లు సమాచారం. సమయాన్ని బట్టి జనసేన ముఖ్య నేతలతో భేటీ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో నూతనంగా ఎంపిక చేసిన జనసేన పార్టీ వివిధ కమిటీ సభ్యుల సమావేశం జరగనుంది. ఈ రోజు భేటీలో ఆ సమావేశానికి సంబంధించిన అంశాలపై పవన్ చర్చించే అవకాశ ఉంది. మంగళవారం జరగనున్న సమావేశంలో పాల్గొని.. స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతంపై పవన్, నాదెండ్ల మనోహర్ పార్టీ నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ రోజు రాత్రి లోపు జనసేన రాష్ట్ర కమిటీలు, అనుబంధ విభాగాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జనసేన నేతల్లో ఉత్కంఠ నెలకొంది. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఉప ముఖ్యమంత్రి పవన్ ఇంటికి వెళ్లారు. పవన్‌ను పరామర్శించారు. పవన్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నారు. 'ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దు. ప్రజా జీవితంలో ఉన్నవారు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. మీరు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించాల్సిన అవసరం ఉంది' అని పవన్ కల్యాణ్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మోదీ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు.రాష్ట్రంలో అమలవుతున్న సన్నబియ్యం పథకానికి కేంద్రమే 80 శాతం నిధులు ఇస్తుందని వివరించారు.ఇవన్నీ రహుల్ గాంధీ ఇచ్చురా..? లేక కేసీఆర్ ఇచ్చురా..? అని కిషన్ రెడ్డి నిలదీశారు. కానీ ముఖ్యమంత్రి కేవలం ముస్లింల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు. పదేళ్లు ఒకే కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ ,ఇప్పుడు గాంధీ కుటుంబం చేతిలోచిక్కుకు పోయిందని విమర్శించారు. అబద్దపుగ్యారంటీలతో ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ కు అలవాటు, కానీ మేము మాట తప్పం కాబట్టే కేంద్రంలో 3 సార్లు అధికారంలోకి వచ్చినట్లు వివరించారు. దేశంలోని 21 రాష్ట్రాల్లో అధికారంలో ఉండటమే మా పనితీరుకు నిదర్శనమన్నారు. గత ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు గెలిచామని, ఆసారి ఆ విజయపరంపర మరింత కొనసాగుతుందన్నారు. తెలంగాణ విముక్తి చెందాలంటే అదికేవలం 'మోదీ గ్యారంటీ'తోనే సాధ్యమన్నారు.రాజకీయంగా ఎదుర్కొలేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని,నేను ఏ రోజూ పార్టీ తలవంచుకునే పనులు చేయనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. చేతకాని దద్దమ్మలు నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఇబ్బందులు పెడుతున్నారని కంటతడి పెట్టుకున్నారు. నేను ఫామ్ హౌస్ లో పడుకున్న ఎలుకను కాదని, తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని దుయ్యబట్టారు. సామాన్య కార్యకర్తగా రాజకీయాల్లోకి వచ్చినట్లు స్పష్టం చేశారు.సనాతన ధర్మం కోసం తాను పనిచేస్తున్నాని,ధర్మాన్ని కించపరిస్తే సహించనని బండి హెచ్చరించారు.కేంద్రం ఇచ్చిన నిధులతోనే తెలంగాణ ప్రభుత్వం నడుస్తుందని,తెలంగాణకు మేం నిధులుస్తుంటే కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు. జై శ్రీ రామ్ అంటే కడుపు నిండుతుందా అని కొందరు అన్నారు. తెలంగాణలోనే అదే నినాదంతో అధికారంలో వస్తామని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

# జాస్మిన్ బర్త్‌డే సందర్భంగా ఆశ్రమవాసులకు ప్రేమతో అన్నదానం





**యాడికి మే 11 (సీమకిరణం న్యూస్)** యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో నిట్టూరు ఖాదర్ వలీ, భీబి మనవరాలు జాస్మిన్ 4వ పుట్టినరోజు శుభ సందర్భంగా తల్లిదండ్రులు నిట్టూరు సాయి, హమీద అన్నదానం ఏర్పాటు చేశారు. పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వారికి అన్నదానం చేస్తే పెద్దల ఆశీస్సులు జాస్మిన్ కు ఉండాలని కోరుకున్నారు. ఇందు నిమిత్తమై ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో చేసుకోవాలని, జాస్మిన్ కు శుభాకాంక్షలు తెలియజేసి ఆశ్రమంలోని వారితో పాటు ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ గారు కూడా దీవించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

బార్ కౌన్సిల్ సభ్యుడు అజయ్ కుమార్.





**రేపల్లె, మే 11, (సీమకిరణం న్యూస్)** రేపల్లె కోర్టులో న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించి చారిత్రాత్మక రికార్డు నెలకొల్పిన స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు చలసాని అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన రేపల్లె బార్ అసోసియేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ పర్యటనలో భాగంగా రేపల్లె కోర్టులో ఉన్న మౌలిక సదుపాయాల కొరతతో పాటు న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను సవివరంగా విన్న అజయ్ కుమార్, కోర్టు సదుపాయాల మెరుగుదలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. అలాగే, సంబంధిత సమస్యలను బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకా పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి జాన్ హనోక్, కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు టికేవి గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువ రైతు ఆత్మహత్య: పెద్దవడుగూరు, మండలంలో విషాదం.??



**పెద్దవడుగూరు మే 11 (సీమకిరణం న్యూస్)** అప్పుల ఊబిలో కూరుకుపోయి, సాగు చేసిన పంటలు ఆశించిన రీతిలో పండక మనస్తాపంతో ఓ యువ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దవడుగూరు, మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసుల కథనం మేరకు.. క్రిష్టిపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల నాగేంద్ర (29)కు తన తల్లిదండ్రులు పెద్ద నారాయణ, రంగమ్మ దంపతులు ఐదు ఎకరాల భూమిని ఇచ్చారు. నాగేంద్రకు ఐదుగురు సోదరీమణులు ఉండగా, అందరికీ వివాహాలు అయ్యాయి. నాగేంద్రకు భార్య వెంకటలక్ష్మి, ఒక కొడుకు మరియు ఒక కూతురు ఉన్నారు. సొంత భూమితో పాటు కదిరిగుట్టపల్లికి చెందిన రంగస్వామి అనే వ్యక్తికి చెందిన మరో ఆరు ఎకరాల భూమిని కూడా నాగేంద్ర కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. అయితే పంట పెట్టుబడుల కోసం సుమారు రూ. 14 లక్షల వరకు తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. సాగు చేసిన పంటలు సరిగా పండకపోవడంతో, అప్పులు ఎలా తీర్చాలో తెలియక మరియు కుటుంబ భారంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం అప్పుల బాధ తాళలేక పురుగుల మందు సేవించాడు. గమనించిన కుటుంబ సభ్యులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. నాగేంద్ర మృతితో భార్యాపిల్లలు అనాథలయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతుడి తల్లి రంగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవడుగూరు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కడపలో హనుమాన్ జయంతి కార్యక్రమంలో అధ్యక్షుడీని అవమానించిన,ఉన్నతాధికారులు




**అమడగూరు మే 11 (సీమకిరణం న్యూస్)** కడప జిల్లా,లో జరుగుతున్నటువంటి హనుమాన్ జయంతి,కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి పాల్గొన్నారు, అక్కడ ఉన్నటువంటి పోలీసు ఉన్నతాధికారి డిఎస్పి అధ్యక్షునిగా అవమానించి గలాటా చేసి చెయ్ చేసుకున్నాడని మండల బిజెపి నాయకులు మండిపడ్డారు వెంటనే డిఎస్పి ని సస్పెండ్ చేయాలని తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు మండల అధ్యక్షుడు వేమన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డిని అవమానించిన అధికారిపై చర్యలు తీసుకోకపోతే, వెంటనే జిల్లా అంతట ధర్నాలు నిర్వహిస్తామని అమడగూరు మండల,బిజెపి నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలోఅమడగూరు బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు రామిశెట్టి వేమ నారాయణ,జై చంద్ర రెడ్డి, సుబ్బిరెడ్డి,మేకల,శ్రీనివాసులు ఇందుకూరి సురేందర్ రెడ్డి, దేగాని, కృష్ణారెడ్డి, నాగన్న, గంగులప్పొ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

# కర్నూలు నగర, కల్లూరు మండల తాగునీటి సమస్యలు పరిష్కరించాలి




ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మహా ప్రజా ప్రదర్శన ర్యాలీ

**కర్నూలు ప్రతినిధి/ కల్లూరు, మే 11, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు నగరం, కల్లూరు మండల గ్రామాల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు "మహా ప్రజా ప్రదర్శన " నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి అధ్యక్షత వహించారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో వివిధ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ మద్దతు ప్రకటించారు. ముందుగా అధ్యక్షులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో తుంగభద్ర, హంద్రీ నది, కె. సి. కెనాల్ వంటి నీటి వనరులున్నాయని, అయినా కర్నూలు నగరంలో తాగునీటి సమస్య వుందన్నారు. నగరం లోని ఏడున్నర లక్షల జనాభాకు, అన్ని కాలనీలకు,ఆసుపత్రులకు, ప్రతి రోజూ నీరు సరఫరా చేసే స్థాయిలో నగర పాలక సంస్థ లేదన్నారు. ఇది నగర పాలక సంస్థ వైఫల్యమని పేర్కొన్నారు. యువ నాయకులు నౌషాద్ మాట్లాడుతూ స్వతంత్ర వచ్చి ఇన్నాళ్లు అయిన సామాన్య ప్రజలు నీటికి, తిండికి, పనికి ఎదురుచూస్తున్నారు దీనికి కారం నాయకత్వ లోపమ లేదా ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా ఉన్న ప్రభుత్వం ఉద్యగులదా అనీ ప్రశ్నించారు రాష్ట్ర ఖజానా కాళీ అవుతున్న ప్రభుత్వాలు అప్పులు చేసి ప్రజల పై భారం వేయడం తప్ప ప్రజలకు నీళ్లు అందివడంలొ విఫలం అయ్యారు. రాయలసీమ ప్రాంతం నీటి సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు గుండెవుల రిజర్వాయ్ నిర్మించాలి. కర్నూలు నగరం లోని నీటి వనరులైన తుంగభద్ర, హంద్రీ నది, కె. సి. కెనాల్ లలో చెత్తా చెదారం, కంప చెట్లు పెరిగిపోయాయని, ఈ వేసవిలో వీటిని శుభ్రం చేయాలని, కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం కర్నూలు నగరంలో రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని, తుంగభద్ర నదిపై జలాశయాన్ని నిర్మించాలని, హంద్రీనదిపై చెక్ డ్యామ్ లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ హంద్రీ నదిలో వున్న ఆక్రమణ లను తొలగించాలని, రసాయన వ్యర్థ పదార్థాలు కలువకుండా నిరోధించాలని డిమాండ్ చేశారు. ఈ నాటి ర్యాలీ, ధర్నా కార్యక్రమంలో ప్రజాభ్యుదయ సంస్థ నాయకులు శ్రీనివాస రావు, ఎస్ డి పి ఐ నాయకులు హలే శ్యామ్, ఖాదర్ బాషా, చాంద్ బాషా, విరసం బాధ్యులు పాణి, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, విద్యా వంతుల వేదిక రత్నం ఏసేపు, విజయ భాస్కర రెడ్డి, హమీద్ బాషా,, రజాక్, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్ర శేఖర్, దళిత హక్కుల సంఘం నాయకులు మహేష్, కర్నూలు అభివృద్ధి వేదిక అధ్యక్షులు హర్ష, రైతు సంఘం నాయకులు శ్రీనివాస రావు, బుడగ జంగాల సంక్షేమ సంఘం నాయకులు తూర్పాటి మనోహర్, కే ఎన్ పి ఎస్ సుబ్బారాయుడు, పిఓపి యోహాను, ఎస్ యు సి ఐ నాగన్న, డివైఎఫ్ఐ నగేష్, మనోహర్ మాణిక్యం, జన విజ్ఞాన వేదిక నాయకులు శేషాద్రి రెడ్డి, కల్లూరు హంద్రీ పరిరక్షణ కమిటీ నాయకులు శేషగిరి, రామాంజనేయులు తదితరులు పాల్గొని, ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి సమస్యల వినతిపత్రం సమర్పించారు.




# ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్స్ లో అనధికారికంగా నివసిస్తున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టండి

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ద ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా

ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్స్లో అనధికారికంగా నివాసముంటున్న వారు ఈనెల 25 లోపు ఖాళీ చేయాలి

కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**కర్నూలు ప్రతినిధి, మే 11, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు నగరంలోని ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్స్ లో అనధికారికంగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో కలిసి ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ బి సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు వీలుగా అనధికారికంగా నివాసముంటున్న వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్స్లో అనధికారికంగా నివాసముంటున్న వారు ఈనెల 25 లోపు ఖాళీ చేయాలి నగరంలోని ఎ, బి, సి. క్యాంపు క్వార్టర్స్లో అనధికారికంగా నివాసముంటున్న వారు ఈ నెల 25 వ తేదీ లోపు ఖాళీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ,ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, కర్నూలు అర్బన్ తహసిల్దార్ రవి, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూపనపాడుకు భరోసాగా నిలిచిన జిల్లా కలెక్టర్

30 ఏళ్ల సమస్యలకు ఆరు నెలల్లో శాశ్వత పరిష్కారం

"భూపనపాడు ఆడపడుచు"గా కలెక్టర్ రాజకుమారికి గ్రామస్థుల ఘన సన్మానం





**నంద్యాల ప్రతినిధి మే 11 (సీమకిరణం న్యూస్)** ప్రజా సమస్యలను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా, క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిష్కారం చూపితే గ్రామాల రూపురేఖలు ఎలా మారుతాయో భూపనపాడు గ్రామం నేటి పరిస్థితి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో పాణ్యం మండలం భూపనపాడు గ్రామ ప్రజలు తమ గ్రామ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించినందుకు కృతజ్ఞతగా జిల్లా కలెక్టర్ రాజకుమారిని ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత కలిసి గజమాలలు, పసుపు-కుంకుమలతో ఆమెకు సత్కారం నిర్వహించారు. ప్రేమాభిమానాల సూచకంగా కలెక్టర్‌ను "భూపనపాడు ఆడపడుచు"గా అభివర్ణించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, దశాబ్దాలుగా మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భూపనపాడు బీసీ కాలనీకి జిల్లా కలెక్టర్ చొరవతో కొత్త జీవం లభించిందన్నారు. గత 30 ఏళ్లుగా కాలనీలో సరైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక తీవ్ర ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ప్రతి వర్షాకాలంలో మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనేదని వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి స్వయంగా గ్రామాన్ని సందర్శించి, వర్షంలోనే కాలనీ వీధులన్నీ తిరిగి పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన ఆమె వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి సీసీ రోడ్లు, సమగ్ర డ్రైనేజీ నిర్మాణ పనులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఆమె ప్రత్యేక చొరవతో కేవలం ఆరు నెలల్లోనే పనులు పూర్తై గ్రామం పూర్తిగా మారిపోయిందని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షం కురిసినా నీరు నిల్వ లేకుండా డ్రైనేజీ ద్వారా సాఫీగా వెళ్లిపోతోందని, ఆధునిక సదుపాయాలతో కూడిన రహదారులు అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజల జీవన పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఈ విజయం ఒక్కరి కృషి ఫలితం కాదని, ఇంజనీరింగ్ శాఖతో పాటు అన్ని విభాగాల అధికారుల సమిష్టి కృషివల్లే సాధ్యమైందన్నారు. గ్రామ ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాల కంటే గ్రామ అభివృద్ధి, ఉమ్మడి సమస్యల పరిష్కారానికి ఏకమై కృషి చేయడం తనను ఎంతో ఆకట్టుకుందని చెప్పారు. తక్కువ సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేసిన అధికారులను ఆమె అభినందించారు. తమపై చూపిన ప్రేమాభిమానాలకు భూపనపాడు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధిని క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి సేవలను గ్రామస్థులు కొనియాడారు. ఇలాంటి అధికారులు జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# వీరాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి







**కర్నూలు ప్రతినిధి మే 11 (సీమకిరణం న్యూస్)** కల్లూరు అర్బన్ 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల శ్రీ వీరాంజనేయ స్వామి రాతి విగ్రహం, పీఠంతో కలిపి 28 అడుగుల మహా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు కాటసాని రామభూపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించిన కాటసాని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కిమి హనుమంత రెడ్డి వార్డు నాయకులు పల్లె ప్రతాప్ రెడ్డి, గంగులు, చిన్న మాధవ స్వామి, నాయుడు రాజు, పామయ్య , ఎరుకల రాజు, ఎ. మధు , భాస్కర్ రెడ్డి , వెంకటేష్, అయ్యన్న , సూర్య ప్రకాష్ రెడ్డి, రమణ ,వడ్డే నాగరాజు, డీలర్ ఖాదర్ , పర్ల తిమ్మన్న , మాబుష , చాకలి శేఖర్, షరీఫ్ ,విషు గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 20 ఏళ్ల హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చవచ్చు
## ఈ చిన్న టిప్స్ పాటిస్తే మీపై ఆర్థిక భారం తగ్గినట్లే..



ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో సొంతిల్లు నిర్మించుకునేందుకు చాలామంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుంటున్నారు. ఇటీవల ఎన్ఎఫ్బీసీ సంస్థలు కూడా హోమ్ లోన్ జారీ చేస్తున్నాయి. అయితే హోమ్ లోన్ 13 ఏళ్లల్లోనే తీర్చడం వల్ల మీకు వడ్డీ ఆదా అవుతుంది. సొంతిల్లు నిర్మించుకోవాలనేది ప్రతీఒక్కరి జీవితకాలపు కల. తమ కలను నిజం చేసుకునేందుకు తాము కష్టించి సంపాదించిన సొమ్మును కూడబెట్టుకుంటూ ఉంటారు. అయితే ముడి సరుకు ధరలన్నీ పెరిగిన క్రమంలో ఇప్పట్లో ఇల్లు నిర్మించడం పెద్ద భారంగా మారింది. సొంతింటి కోసం రూ.లక్షల ఖర్చు అవుతుంది. సామాన్యుడి దగ్గర అంత డబ్బులు ఉండవు. దీంతో బ్యాంక్ నుంచి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. గృహ రుణం కాలపరిమితి 20 ఏళ్ల వరకు ఉంటుంది. అయితే 20 ఏళ్ల పాటు ఈఎంఐ చెల్లించుకుంటూ ఉంటే వడ్డీ ఎక్కువ అవ్వడంతో పాటు ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడం వల్ల 13 నుంచి 14 ఏళ్లల్లో హోమ్ లోన్ తిరిగి చెల్లించవచ్చు. అదెలా అనేది ఇప్పుడు చూద్దాం.

**ఈ మూడు మార్గాలు**

ఉదాహరణకు మీరు 20 ఏళ్లల్లో చెల్లించడానికి 8.5 శాతం వడ్డీతో రూ.40 లక్షల హోమ్ లోన్ తీసుకున్నారనుకుందాం. మీకు నెలకు ఈఎంఐ రూ.34,678 పడుతుంది. మీరు 20 ఏళ్ల పాటు చెల్లిస్తూ ఉంటే రూ.83 లక్షలు కూడబెడతారు. అదే మీరు 13 సంవత్సరాల్లో తిరిగి చెల్లించాలంటే ఈఎంఐను పెంచుకోవాల్సి ఉంటుంది. ఈఎంఐ రూ.44,200కి పెంచుకుంటే 13 ఏళ్లకు రూ.68,95,200 అవుతుంది. ఈ విధానంలో మీకు రూ.14,27,520 వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఇదే కాకుండా ప్రతీ ఏడాది ముందుగా చెల్లించే పద్ధతి మరోకొటి ఉంది. ఈఎంఐ రూ.34,678 ఉండగా.. సంవత్సరానికి రూ.2 లక్షలు ముందే చెల్లించండి. దీని వల్ల కాలపరిమితి 13 సంవత్సరాలకు తగ్గుతుంది. ముందుగా చెల్లించడం వల్ల ఈఎంఐల సంఖ్య తగ్గుతుంది. దీని వల్ల రూ.6 నుంచి రూ.8 లక్షల వరకు వడ్డీ ఆదా అవుతుంది. ఇక ఈఎంఐ చెల్లింపులు, ముందస్తు చెల్లింపులు రెండూ ఎంచుకోవడం వల్ల కూడా లాభం జరుగుతుంది. దీని వల్ల రూ.13 నుంచి రూ.14 లక్షల వరకు మీకు ప్రయోజనం ఉంటుంది.

**ఈఎంఐ తగ్గించుకోవడం ఎలా..?**

అలాగే మీరు ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఎంచుకుంటే ఆర్బీఐ వడ్డీ రేటు తగ్గించినప్పుడలా మీకు ఈఎంఐ తగ్గుతుంది. దీంతో బ్యాంక్‌కు వెళ్లి ఈఎంఐ తగ్గించమని అడగండి. దీంతో బ్యాంకులు వడ్డీ రేటు తగ్గించడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. ఇక ఏదైనా బ్యాంకులు వడ్డీ రేటు తక్కువగా ఉంటే.. ఈ బ్యాంక్ నుంచి ఆ బ్యాంక్‌కు మీ లోన్‌ను బదిలీ చేసుకోండి. దీన వల్ల కూడా మీకు లాభం ఉంటుంది.

# బంగారం నల్లగా మారితే అది నకిలీదేనా..?
## కొనేముందు ఈ జాగ్రత్తలు తప్పనిసరి..



ప్రస్తుతం బంగారం ధర తగ్గడంతో అమ్మకాలు మళ్లీ పుంజుకున్నాయి. ఇటీవల అక్షయ తృతీయ రావడంతో గోల్డ్ విక్రయాలు పెరిగాయి. అయితే గోల్డ్‌ను కొన్ని రోజులు వాడిన తర్వాత నల్లగా మారుతాయా.. నల్లగా మారితే నకిలీ గోల్డ్ అని అర్ధమా.. అనే విషయాలు చూద్దాం. ప్రస్తుతం బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో తులం బంగారం రూ.1.80 లక్షల జీవితకాలపు గరిష్ట స్థాయికి చేరుకోగా.. ఆ తర్వాత నుంచి క్రాష్ అవుతూ వస్తోంది. ప్రస్తుతం రూ.1.50 లక్షల వద్ద ఊగిసలాడుతున్నాయి. అయితే ఇండియాలో గోల్డ్ అంటేనే ప్రజలకు సెంటిమెంట్. పంక్షన్లు, పండుగలు ఏదైనా మెడలో బంగారం ఉండాల్సిందే. ధరలు పెరిగిన క్రమంలో బంగారం కొనుగోలు చేసేందుకు చాలామంది వెనకడుగు వేస్తున్నారు. ఇలాంటి సమయాల్లో కొన్నిచోట్ల మోసాలు కూడా జరుగుతున్నాయి. నకిలీ లేదా నాసిరకం బంగారాన్ని విక్రయించడం లాంటివి చోటుచేసుకుంటున్నాయి. కొన్నిసార్లు ధరించిన బంగారం నల్లబడుతుందని చాలామంది చెబుతుంటారు. అసలు బంగారం నిజంగానే నల్లబడుతుందా..? దీనికి రీజన్ ఏంటి..? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.


**నల్లగా అయితే నకిలీదా..?**

మీరు ధరించిన బంగారం నల్లగా మారిందని ఆందోళన పడుతున్నారా..? నకిలీ బంగారం అనుకుని అయోమయానికి గురవుతున్నారా..? అయితే గోల్డ్ కొంతకాలం తర్వాత నల్లబడుతుందని పరీక్షల్లో తేలింది. 24 క్యారెట్ల బంగారం నల్లబడదు. అయితే అది మృదువుగా ఉండటం వల్ల ధరించలేము. దీంతో ఆభరణాలు తయారుచేసే సమయంలో వాటిల్లో రాగి, వెండి, జింక్ లాంటివి కలుపుతారు. ఈ లోహాలు గాలిలోని ఆక్సిజన్, తేమ, చెమటకు ప్రభావితం అవుతాయి. దీని వల్ల ఆక్సీకరణం జరిగి ఆభరణం ఉపరితలంపై నల్లటి పొర ఏర్పడుతుంది.

**కారణాలు ఏంటంటే..?**

చెమటలోని అధిక అమ్లత్వం గోల్డ్‌తో కలవడం వల్ల చర్య జరుగుతుంది. దీని వల్ల ఆభరణాలు నల్లగా మారుతాయి. ఇక గాలి కాలుష్యం, అధిక సల్ఫర్ బంగారాన్ని నల్లగా మారుస్తుంది. ఇక దుమ్ము, ధూళి, సబ్బు మలినాలు వంటివి కాలక్రమేణా బంగారాన్ని నల్లగా మారుస్తాయి. ఇక పెర్ఫ్యూమ్స్, లోషన్లు, మేకప్, హెయిర్ స్ప్రేలోని రసాయనాలు గోల్డ్‌ను నల్లగా మారుస్తాయి. మీరు ఇంట్లోనే ఉండి నల్లగా అయిన బంగారాన్ని మెరిసేలా చేసుకోవచ్చు. గోరువెచ్చని నీటిలో కొద్దిగా డిష్ సెప్ కలపండి. అందులో ఆభరణాన్ని 20 నిమిషాల పాటు నానబెట్టండి. ఆ తర్వాత మెత్తని టూత్ బ్రష్‌తో మెల్లగా రుద్దండి. దీని వల్ల నలుపు పోతుంది. ఇక బేకింగ్ సోడా, నీటితో చేసిన పేస్ట్ రుద్దడం వల్ల కూడా ప్రయోజనం ఉంటుంది. ఇక మీరు నకిలీ బంగారాన్ని ఎలా గుర్తించాలంటే.. నిజమైన బంగారం బరువు వల్ల నీటిలో వేస్తే వెంటనే మునిగిపోతుంది. అదే ఇతర లోహాలు కలిపిన బంగారం తేలియాడుతూ ఉంటుంది. ఇక నిజమైన బంగారం అయస్కాంతానికి ఆకర్షించబడదు. అదే ఆయస్కాంతానికి అతుక్కుపోతుంటే బంగారంలో ఇతర లోహాలు కలిపినట్లు అర్థం చేసుకోవచ్చు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ గుడ్ న్యూస్ ఇంటి వద్ద నుంచే యాక్టివేట్ చేసుకోవచ్చు ఎలా అంటే..?




పీఎఫ్ అకౌంట్ సేవల్లో వేగం పెరగనుంది. ఇప్పటివరకు పాత పీఎఫ్ అకౌంట్‌ను తిరిగి తెచ్చుకోవడం, యాక్టివేట్ చేసుకోవడానికి కిష్టతరమైన ప్రక్రియ ఉండేది. కానీ ఇప్పటినుంచి ఆన్‌లైన్ ద్వారా సులువుగా కనిపెట్టడంతో పాటు యాక్టివ్ చేసుకోవచ్చు. అనంతరం సులువుగా డబ్బులు విత్ డ్రా చేసుకోవచ్చు. మీరు పీఎఫ్ అకౌంట్‌ను మూడేళ్ల పాటు వాడకపోతే సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఇనాక్టివ్ చేస్తుంది. మూడేళ్ల పాటు మీ అకౌంట్‌లో ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోయినా, క్లెయిమ్స్ కోసం రిక్వెస్ట్‌లు పెట్టకపోయినా అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది. ఇలాంటి సమయంలో మీ అకౌంట్లోని డబ్బు తీసుకోవాలన్నా సాధ్యం పడదు. తిరిగి అకౌంట్‌ను యాక్టివ్ చేసుకుంటేనే డబ్బులు తిరిగి తీసుకోవచ్చు. మీరు ఇక నుంచి ఇంటి వద్దనే మొబైల్ ద్వారా అకౌంట్‌ను తిరిగి యాక్టివ్ చేసుకోవచ్చు. ఇందుకోసం ఇ-ప్రాప్తి అనే పోర్టల్‌ను కేంద్రం తీసుకొస్తుంది. త్వరలోనే దీనిని తీసుకురానున్నట్లు ఇటీవల కేంద్ర ఉపాధి, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ ప్రకటించారు. పాత అకౌంట్లలో నిలిచిపోయిన డబ్బులను తిరిగి పొందటంలో ఇబ్బందులు పడుతున్న లక్షలాదిమంది ఖాతాదారులకు ఇది ఉపశమనం కలిగించే విషయమని చెప్పవచ్చు.

ఇంటి వద్ద నుంచే యాక్టివేట్

ఆధార్ ద్వారా ఖాతాదారులు పాత పీఎఫ్ అకౌంట్లను గుర్తించవచ్చు. అలాగే వాటిల్లో ఉన్న నగదును విత్ డ్రా చేసుకోవచ్చు. ఇంటి వద్ద నుంచే అకౌంట్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు పాత పీఎఫ్ అకౌంట్లను యాక్టివేట్ చేసుకోవాలన్నా లేదా అమౌంట్ క్లెయిమ్ చేసుకోవాలన్నా పాత యజమాని నుంచి ఆమోదం పొందాల్సి వచ్చేది. అలాగే పేపర్ వర్క్ కూడా చాలా ఉండేది. పాత కంపెనీలు మూతపడటం, మద్దతు ఇవ్వడంలో నిరాకరించడం వల్ల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఇప్పుడు కొత్తగా రానున్న ఇ-ప్రాప్తి వెబ్‌సైట్ యాజమాన్యాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఉద్యోగులు తమ ఆధార్ ఉపయోగించి నేరుగా పాత పీఎఫ్ అకౌంట్లను యాక్టివేట్ చేసుకోవచ్చు.

# హోర్ముజ్ వ్యూహాన్ని ఛేదించిన తొలి నౌక 'సర్వశక్తి'
## సంక్షోభ జలాల్లో భారత్ సాహసోపేత ప్రయాణం!



మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇంధన భద్రత విషయంలో భారతదేశం ఒక కీలక విజయాన్ని అందుకుంది. అమెరికా ఆంక్షలు, ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణంతో అట్టుడుకుతున్న హోర్ముజ్ జలసంధిని భారత ఎల్‌పీజీ ట్యాంకర్ 'సర్వశక్తి' విజయవంతంగా దాటింది. దాదాపుగా నౌకల రాకపోకలు నిలిచిపోయిన ఈ ప్రమాదకర మార్గంలో, 45,000 టన్నుల గ్యాస్‌తో ఈ నౌక ప్రయాణించడం దేశీయ ఇంధన సంక్షోభానికి ఒక ఆశాకిరణంగా మారింది. మార్షల్ దీవుల జెండాతో పయనిస్తున్న 'సర్వశక్తి', ఇరాన్‌లోని లారాక్, ఖేష్మ్ దీవులకు సమీపంగా ప్రయాణించింది. ఇరాన్ నిర్దేశించిన ప్రత్యేక మార్గాన్ని అనుసరిస్తూ శనివారం (మే 02) ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ నౌకలో 18 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో, తమ నౌకల్లో భారతీయులు ఉన్నారనే సమాచారాన్ని బహిరంగంగా ప్రసారం చేయడం ఇప్పుడు ఒక తప్పనిసరి భద్రతా చర్యగా మారింది. ఫిబ్రవరిలో పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశించిన ఈ నౌక, దుబాయ్ సమీపంలో 'షిప్-టు-షిప్' పద్ధతిలో సరుకును సేకరించింది. అయితే, ఎలక్ట్రానిక్ అంతరాయాల కారణంగా ఓడ ఖచ్చితమైన ఉనికిని గుర్తించడం సవాలుగా మారింది. ఇదిలావుంటే, ప్రస్తుతం భారత్ తీవ్రమైన ఎల్‌పీజీ కొరతను ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఎల్‌పీజీ వినియోగదారుగా ఉన్న భారత్‌లో, మధ్యప్రాచ్యం నుండి సరఫరా నిలిచిపోవడంతో గ్యాస్ సిలిండర్ల కోసం వినియోగదారులు బారులు తీరుతున్నారు. దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని రోజుకు 54,000 టన్నులకు పెంచినప్పటికీ, వినియోగం 80,000 టన్నులుగా ఉంది. ఈ లోటును పూడ్చేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటున్నాయి. 'సర్వశక్తి' మోసుకొస్తున్న సరుకు విశాఖపట్నం టెర్మినల్‌కు చేరడమే లక్ష్యంగా పెట్టుకుంది. హోర్ముజ్ జలసంధిలో గతంలో 'దేశ్ గరిమ' వంటి నౌకలు ట్రాన్స్‌పాండర్లను ఆపివేసి తృటిలో ప్రమాదాల నుండి తప్పించుకున్నాయి. ఏప్రిల్‌లో పరిస్థితి మరింత విషమించి, నౌకలపై కాల్పులు జరిగిన తరుణంలో భారత్ తన దౌత్య మార్గాలను ఉపయోగించింది. టెహ్రాన్‌తో జరిపిన చర్చల ఫలితంగా ఇప్పటికే ఎనిమిది నౌకలను దారి మళ్లించడంలో భారత్ సఫలమైంది. అమెరికా దిగ్బంధనం తర్వాత ఈ మార్గం గుండా ప్రయాణించిన తొలి ట్యాంకర్‌గా 'సర్వశక్తి' నిలిచింది. ఇది కేవలం ఒక నౌక ప్రయాణం మాత్రమే కాదు, అంతర్జాతీయ సంక్షోభాల మధ్య తన ఇంధన అవసరాలను తీర్చుకోవడంలో భారతదేశం ప్రదర్శిస్తున్న పట్టుదలకు, దౌత్య చాకచక్యానికి నిదర్శనం. విశాఖ తీరానికి ఈ నౌక చేరడం కోట్లాది భారతీయ కుటుంబాల వంటగదులకు భరోసానివ్వనుంది.

# రైలు ఆలస్యమైనందుకు ప్రయాణికుడికి
## రూ.1.25 లక్షలు చెల్లించిన రైల్వే.. అసలేమైందంటే..!

ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం.. రైలు టిక్కెట్టు బుక్ చేసుకున్న వ్యక్తికి తమ గమ్యస్థానానికి సమయానికి చేరుకునే హక్కు ఉంటుంది. అయితే, రైలు గంటల తరబడి ఆలస్యంగా వచ్చి, ఆ జాప్యం కారణంగా ప్రయాణికుడు నష్టపోతే, రైల్వేలు వారికి నష్టపరిహారం చెల్లించాలి. ఒడిశాలోని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (బలంగీర్) ఇదే విధమైన తీర్పును జారీ చేసింది.

**అసలేమైంది..?**

హెచ్‌టిలోని ఒక నివేదిక ప్రకారం, ఈ కేసు బోలంగీర్ జిల్లా నివాసి అయిన చండీ ప్రసాద్ ఖమారికి సంబంధించినది. అతను 2024 ఆగస్టు 23న ఝార్సుగూడ నుండి ఒడిశాలోని హౌరాకు వెళ్లే 12129 నంబర్ రైలులో టిక్కెట్ బుక్ చేసుకున్నాడు. ఆ రైలు ఝార్సుగూడ నుండి రాత్రి 7:50 గంటలకు బయలుదేరి, హౌరాకు తెల్లవారుజామున 3:55 గంటలకు చేరుకుంటుంది. ఈ షెడ్యూల్ ఆధారంగా అతను కోల్‌కతా విమానాశ్రయం నుండి గౌహతికి ఉదయం 8:05 గంటలకు బయలుదేరే విమాన టిక్కెట్‌ను బుక్ చేసుకున్నాడు. అంటే అతనికి నాలుగు గంటలకు పైగా అదనపు సమయం ఉంది.

**రైలు ఆలస్యంగా వచ్చింది:**

ప్రయాణం చేయాల్సిన రోజున రైలు ఝార్సుగూడ నుండి రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరింది. ఉదయానికి అది హౌరా చేరుకునేసరికి ఏడు గంటలు ఆలస్యమైంది. ఇలాంటి పరిస్థితిలో అతను విమానాన్ని మిస్ అవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఖమారి గౌహతికి వెళ్లే మరో విమానంలో టిక్కెట్టు బుక్ చేసుకున్నాడు. కానీ అది చాలా ఖరీదైనదిగా తేలింది. ఇక మానసిక వేదన అనేది వేరే విషయం. దీని తర్వాత, నష్టానికి పరిహారం చెల్లించమని కోరుతూ అతను రైల్వేకు లేఖలు రాశాడు . అనేకసార్లు లేఖలు రాసినప్పటికీ రైల్వే అతనికి నష్టపరిహారం చెల్లించలేదు. దీంతో అతను నిరాశ చెంది వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించాడు.



**రైల్వే ఏం చెబుతోంది?**

వినియోగదారుల ఫోరమ్‌లో రైల్వే అధికారులు, ఇండియన్ రైల్వే కాన్ఫరెన్స్ అసోసియేషన్ కోచింగ్ టారిఫ్ నిబంధనల ప్రకారం రైలు సమయపాలనకు హామీ లేదని, కార్యాచరణ కారణాల వల్ల రైళ్లు ఆలస్యం కావచ్చని వాదించారు. ప్రయాణంలోని కొన్ని భాగాలు తమ అధికార పరిధిలోకి రావని కూడా వారు పేర్కొన్నారు. రైల్వే వాదనలను జిల్లా వినియోగదారుల ఫోరమ్ తిరస్కరించింది. రైల్వే ఒక ఏకీకృత ప్రజా వినియోగ సేవ కాబట్టి, దాని కార్యకలాపాల ప్రాంతం వల్ల కలిగే రైలు ఆలస్యాలకు ఆ ఆలస్యం తమ నియంత్రణకు మించినదని నిరూపించనంత వరకు రైల్వేనే బాధ్యత వహించాలని ఫోరం పేర్కొంది. నార్త్ వెస్టర్న్ రైల్వే, ఇతరులు వర్సెస్ సంజయ్ శుక్లా కేసులో సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ, బాధ్యత నుండి తప్పించుకోవాలంటే రైల్వే అధికారులు ఆ ఆలస్యం అనివార్యమని, తమ నియంత్రణకు మించినదని నిరూపించాల్సి ఉంటుందని ఫోరం పేర్కొంది. ఆ ఆలస్యం అసాధారణ పరిస్థితుల కారణంగా జరిగిందని నిరూపించడానికి రైల్వే ఎటువంటి ఆధారాలు చూపలేదని వినియోగదారుల ఫోరం తెలిపింది.

**అది తన తీర్పును ఇచ్చింది**

ఈ కేసులో "రైలు సర్వీసులో విపరీతమైన ఆలస్యం కారణంగా ఫిర్యాదుదారుడు తన విమానాన్ని కోల్పోయి, అపారమైన నష్టాన్ని, మానసిక వేదనను అనుభవించాడు" అని ఫోరం పేర్కొంది. ఈ ఆలస్యం పరిణామాలకు రైల్వేలు ఉమ్మడిగా, విడివిడిగా బాధ్యత వహించాలని ఫోరం తెలిపింది. విమానం కోల్పోవడం, తిరిగి బుకింగ్ చేసుకోవడం వల్ల కలిగిన నష్టానికి రూ. 20,000, మానసిక వేదన, వేధింపులకు రూ.30,000, వ్యాజ్యపు ఖర్చులను భరించడానికి రూ. 5,000 చెల్లించాలని ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఫోరం ఆదేశించిన విధంగా 30 రోజులలోగా రైల్వేలు ఉత్తర్వును అమలు చేయడంలో విఫలమవడంతో మొత్తం బాధ్యత గణనీయంగా పెరిగింది. ఉత్తర్వును పాటించని ప్రతి రోజుకు రూ.500 అదనపు జరిమానా చెల్లించాలని కూడా ఫోరం రైల్వేలను ఆదేశించింది. ఈ నివేదిక ప్రకారం, 200 రోజులకు పైగా ఉత్తర్వు అమలు కాకపోవడంతో సుమారు రూ.1.3 లక్షల జరిమానా పేరుకుపోయింది. ప్రయాణికుడు ఏప్రిల్ 19న సదరు మొత్తాన్ని అందుకున్నాడు.

# వామ్మో వచ్చే 5 ఏళ్లలో బంగారం ధర
## అంత పెరుగుతుందా ఈ లెక్కలు చూస్తే మైండ్ బ్లాంకే..



బంగారం అంటే భారతీయులకు ఆదుకునే నిజమైన నేస్తం. ప్రస్తుతం బంగారం ధరలు కొంత తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకుంటున్న సామాన్యులకు.. డాయిష్ బ్యాంక్ షాకింగ్ నివేదిక ఇప్పుడు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం పెరగబోతోందన్న అంచనాలు గుబులు రేపుతున్నాయి. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. బంగారం.. భారతీయులకు కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, ఒక సురక్షితమైన పెట్టుబడి. గత కొన్ని నెలలుగా ఒక నిర్దిష్ట పరిధిలోనే కదులుతున్న బంగారం ధరలు, త్వరలోనే రాకెట్ వేగంతో దూసుకెళ్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జర్మనీకి చెందిన అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంక్ డాయిష్ బ్యాంక్ విడుదల చేసిన తాజా నివేదిక ఇప్పుడు ప్రపంచ మార్కెట్లలో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ఏడాది అక్టోబర్ నుండి ఈ ఏడాది జనవరి వరకు ప్రతిరోజూ కొత్త రికార్డులను సృష్టించిన బంగారం ధరలు, ఆ తర్వాత కొంత తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం చెన్నై మార్కెట్‌లో 8 గ్రాములు బంగారం ధర రూ.1.20 లక్షల లోపే ఉంది. అయితే ఇది కేవలం తుఫాను ముందు వచ్చే నిశబ్దం మాత్రమేనని డాయిష్ బ్యాంక్ అంచనా వేస్తోంది. వచ్చే ఐదేళ్లలో బంగారం ధర ఏకంగా 80 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఆ బ్యాంక్ విశ్లేషించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక ఔన్స్ బంగారం ధర సుమారు 4,600 డాలర్లుగా ఉంటే, అది ఐదేళ్లలో 8,000 డాలర్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సారాంశం. ఈ లెక్కన మన దేశీయ మార్కెట్‌లో ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.15, 093 ఉండగా, అది భవిష్యత్తులో రూ. 25,000 వరకు వెళ్లవచ్చు. అంటే ఒక 8 గ్రాములు బంగారం ధర రూ. 2 లక్షల భారీ మైలురాయిని చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది.

**ధరలు ఎందుకు పెరుగుతాయి?**

కేంద్ర బ్యాంకుల బంగారు వేట

ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు తమ విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటాను భారీగా పెంచుకోనున్నాయి. ప్రస్తుతం ఉన్న 30శాతం నుండి 40శాతం వరకు నిల్వలను పెంచుకోవాలని బ్యాంకులు భావిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో బంగారం కొనుగోళ్లు విపరీతంగా పెరిగి, ధరలకు రెక్కలు వస్తాయి.

**డాలర్‌కు ప్రత్యామ్నాయంగా..**

అమెరికా వంటి దేశాలు విధిస్తున్న ఆర్థిక ఆంక్షల నుండి రక్షణ పొందేందుకు అభివృద్ధి చెందుతున్న దేశాలు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాయి. అమెరికా డాలర్ నిల్వలను 60శాతం నుండి 40శాతంకి తగ్గించుకుని, ఆ నిధులతో సురక్షితమైన బంగారాన్ని కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నాయి.

**కొత్త దేశాల మధ్య పోటీ**

గతంలో కేవలం భారత్, చైనా, రష్యా, టర్కీలు మాత్రమే బంగారం కొనుగోళ్లలో ముందుండేవి. కానీ ఇప్పుడు కజకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్ వంటి దేశాలు కూడా భారీ ఎత్తున బంగారాన్ని నిల్వ చేయడం ప్రారంభించాయి. ఈ కొత్త దేశాల పోటీ కూడా ధరల పెరుగుదలకు ప్రధాన కారణం కానుంది.కాగా అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆర్థిక మార్పుల దృష్ట్యా, బంగారం వైపు ప్రపంచం మొత్తం చూపు సారిస్తోంది. ఐదేళ్లలో బంగారం ధర 80శాతం పెరుగుతుందన్న అంచనాలు నిజమైతే, సామాన్యులకు పసిడి ఆభరణాలు మరింత భారమయ్యే అవకాశం ఉంది. కానీ పెట్టుబడి కోణంలో చూసే వారికి మాత్రం ఇది ఒక గొప్ప అవకాశంగా మారనుంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com